## వీరశైవ లింగాయత్-లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడిగా అనిల్



సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో అనిల్‌కుమార్

కడ్తాల్, జనవరి 13 : వీరశైవ లింగాయత్-లింగ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన మిర్యాణం అనిల్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మహేశ్వరంలో నిర్వహించిన వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం జిల్లా కార్యవర్గ సమావేశానికి సంఘం కేంద్ర కమిటీ సభ్యుడు శెట్టి శివకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేశ్‌పాటిల్, కోశాధికారి రచ్చప్ప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడిగా మాయిని ఆనందప్ప, అధ్యక్షుడిగా అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా సుంకరి సురేశ్, కోశాధికారిగా దూది ప్రవీణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## టీఎస్ఎస్‌వో మండల అధ్యక్షుడిగా రేవంత్

కడ్తాల్, జనవరి 13 : తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్‌వో) కడ్తాల్ మండల అధ్యక్షుడిగా పాలకూర్ల రేవంత్‌గౌడ్ నియమితులయ్యారు. శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రేవంత్‌గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నాడు. రాబోయే రోజుల్లో విద్యారంగ సమస్యలపై ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపాడు.

## ఊరెళ్తున్నారా.. జరభద్రం..

చేవెళ్లటౌన్, జనవరి 13 : సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఎటువంటి నగదు, బంగారం ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చేవెళ్ల సీఐ లక్ష్మీరెడ్డి తెలిపారు. శనివారం విలేకర్లతో మాట్లాడుతూ.. నగదు, ఆభరణాలను బ్యాంకులో భద్రపర్చుకోవడం మంచిదని సూచించారు. చోరీలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. తాళం వేసి ఊరు వెళ్లేముందు మీ సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని వివరించారు.

## క్రమబద్ధీకరణ డాక్యుమెంట్లను అందజేయాలి

తుర్కయాంజాల్, జనవరి 13: బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన జీఓ నంబర్ 58, 59 కింద భూములను క్రమబద్ధీకరణ చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం వెంటనే పట్టా, డాక్యుమెంట్లను వెంటనే అందజేయాలని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో వచ్చిన జీవో ప్రకారం భూములను క్రమబద్ధీకరణ చేసుకున్న లబ్ధిదారులకు అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన వారికి ఎలాంటి ఆలస్యం చేయకుండా పట్టా, డాక్యుమెంట్లను అందజేయాలన్నారు.

## వైభవంగా.. గోదాదేవి, రంగనాథస్వామి కల్యాణం

- మామిడాకు తోరణాలతో ఆలయ అలంకరణ
- భక్తులకు తీర్థప్రసాదాలు అందజేత
- పెద్ద ఎత్తున కల్యాణంలో పాల్గొన్న భక్తులు



కల్యాణోత్సవంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

కడ్తాల్, జనవరి 13 : మండల కేంద్రంలో కొలువైన భూనీలాసహిత లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంలో శనివారం గోదాదేవి, రంగనాథస్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని కొబ్బరి, మామిడాకు తోరాణాలు, వివిధ రకాల పూలతో అలంకరించారు. స్వామి వారికి శుద్ధ జలం, పంచామృతాలతో అభిషేకించి, ఆలయ ప్రధాన అనువంశీకుల అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగురంగుల పూలహారాలతో గోదాదేవి, రంగానాథస్వామి వారి విగ్రహాలను అందంగా ముస్తాబు చేశారు. స్వామి వారికి పట్టు వస్త్రాలను బాచిరెడ్డి మంజుల, నరేందర్‌రెడ్డి దంపతులు సమర్పించగా... పుస్తె మెట్టెలను గూడూరు శారద-భాస్కర్‌రెడ్డి, కాసోజు మాధవి-రమేశ్‌చారి దంపతులు అందజేశారు. అనంతరం తిరునగరి భానుప్రసాద్, పెరుంబదూరు లక్ష్మాణాచార్యుల వేద మంత్రోచ్ఛారణల మధ్య, ముత్యాల తలంబ్రాలతో గోదాదేవి, రంగనాథస్వామి వారి కళ్యాణోత్సవం ద్రవిడ సంప్రదాయంలో కనుల పండువగా జరిగింది. అర్చకులచే నిర్వహించిన దేవతామూర్తుల మాల మార్పిడి ఆకట్టుకున్నది. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. కల్యాణోత్సవం సందర్భంగా ఆలయ ఆవరణలో కాంటేకార్ రాఘువేందర్‌జీ కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకులు భాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, హన్మానాయక్, నర్సింహ, శాయిరెడ్డి, రాములుగుప్తా, విష్ణువర్ధన్, జంగారెడ్డి, వెంకటేశ్, రవీందర్‌రెడ్డి, డాక్టర్ రమేశ్, రాఘవేందర్, సురేందర్‌రెడ్డి, రమేశ్, పెంటారెడ్డి, రాములు, యాదయ్యగౌడ్, అశోక్, చంద్రశేఖర్, సత్యం, మల్లేశ్‌గౌడ్, శ్రీను, మహేశ్, ప్రభులింగం, రామచందర్‌నాయక్, పాండు, రాజేశ్, భానుకిరణ్, భగీరథ్, చందు, వంశీ, అర్చకులు రఘురాం, వేణుగోపాల్, వెంకటేశ్, శ్రీధర్, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.



కల్యాణోత్సవంలో భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు

## చైనా మాంజాను విక్రయిస్తే చర్యలు



షాపులను తనిఖీ చేస్తున్న ఎస్ఐ వీరబ్రహ్మం

చేవెళ్లటౌన్, జనవరి 13: నిషేధిత చైనా మాంజా దారాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చేవెళ్ల ఎస్ఐ వీరబ్రహ్మం హెచ్చరించారు. మండల కేంద్రంలో కమ్మెట ఎక్స్‌రోడ్డు వద్ద గాలి పటాలు విక్రయించే దుకాణాలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చైనా మాంజా విక్రయిస్తున్నారు అనే సమాచారం మేరకు మండలంలోని ప్రతి దుకాణాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. ఎనికేపల్లి గ్రామంలో చైనా మాంజా అమ్ముతున్న ఒక దుకాణ ఓనరుపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

చేవెళ్లటౌన్, జనవరి 13: చేవెళ్ల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శనివారం చేవెళ్ల మండల బ్రహ్మ కుమారీ సెంటర్ ఇన్‌చార్జి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మ కుమారీస్ 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవర సమత, గోనె సరిత, పామెన జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖాన పనుల పూర్తికి చర్యలు

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



దవాఖాన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, జనవరి 13 : షాద్‌నగర్ పట్టణ శివారులోని అలీసాబ్‌గూడ రెవెన్యూ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ దవాఖాన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. శనివారం అధికారులు, నాయకులతో కలిసి దవాఖాన నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నారు. పేదలకు ప్రభుత్వ దవాఖానల్లో ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తున్నదన్నారు. ప్రైవేట్ దవాఖానలకు దీటుగా ప్రభుత్వ దవాఖానలు రూపుదిద్దుకోవడంతో పాటు అన్ని రకాల వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ప్రజల సంక్షేమ కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. దవాఖాన నిర్మాణంలో నాణ్యతా లోపాలు లేకుండా నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బస్వం, బాలరాజు, శ్రీశైలం, మసూద్‌అలీఖాన్, ముబారక్‌అలీఖాన్, ఖదీర్, రమేశ్, అశోక్, నర్సింహులు, శ్రీధర్, సురేశ్ పాల్గొన్నారు.

## మోటార్ వాహన చట్టాన్ని కేంద్రం విరమించుకోవాలి




వాహన చట్టాన్ని విరమించుకోవాలని ర్యాలీ నిర్వహిస్తున్న డీసీఎం డ్రైవర్లు

శంకర్‌పల్లి, జనవరి 13 : ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మోటారు వాహన చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డీసీఎం, లారీ డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు లక్ష్మయ్య అన్నారు. శనివారం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో హిట్ అండ్ రన్ తీర్పునకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిట్ అండ్ రన్ కేసులో 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.7 లక్షల జరిమానా విధిస్తామనడం సమంజసం కాదన్నారు. రోజుల తరబడి భార్యా పిల్లలను వదిలి రవాణా చేస్తుంటామని, అనుకోకుండా జరిగే ప్రమాదాలకు ఇంత శిక్ష విధించడంపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని అన్నారు. కార్యక్రమంలో రమేశ్, మధుసూదన్‌రెడ్డి, జహంగీర్, రాఘవేందర్‌రెడ్డి, రాజు, రాఘవేందర్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ



మొయినాబాద్ : సురంగల్ గ్రామంలో అక్షింతలు వితరణ చేస్తున్న భక్తులు

షాబాద్, జనవరి 13: షాబాద్ మండలంలోని కుర్వగూడ గ్రామంలో అయోధ్య రాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. శనివారం ఉదయం సర్పంచ్ బుయ్యని సంధ్య, ఎంపీటీసీ బంగ్రంపల్లి వనిత ఆధ్వర్యంలో అక్షింతలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున్‌గౌడ్, వెంకటేశ్, రవీందర్, కుమార్, మహేశ్, నరేశ్, శ్యామ్, జంగయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

**సురంగల్‌లో ..**

మొయినాబాద్ : అయోధ్య రాముడి అక్షింతలను మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకు ముందు హనుమాన్ దేవాలయంలో స్వామి వారి సన్నిధిలో అక్షింతలకు పూజలు చేశారు. శ్రీరాముడి భక్తి పాటలు పాడుతూ జై శ్రీరాం అనే నినాదాలు చేస్తూ రాముడి చిత్ర పటంతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, అవ్పుసుల భాస్కరాచారి, సీతారాం రెడ్డి, మల్లేశ్, యాలాల గౌతంరెడ్డి, ప్రభు యాదవ్, కొంగరి నారాయణరెడ్డి, కందికొండ ప్రశాంత్‌గౌడ్, ఈగ మాణిక్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, దుర్గం పాండుయాదవ్, బేగరి రాజు, వేణుగుప్తా, మధుసూదన్‌గౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**ఆమనగల్లు :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులోని పుర వీధుల గుండా శ్రీరాముడిని స్మరిస్తూ అయోధ్య శ్రీరాముని అక్షింతలను ఊరేగించారు. ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ నెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఇంట్లో దీపాలు వెలిగించి , అక్షింతలను దేవుని వద్ద ఉంచి, కుటుంబ సభ్యులపై చల్లాలని సూచించారు. కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ మాండన్ దివ్య, నాయకులు శ్రీకాంత్ సింగ్, రాము, శ్రీశైలం, పాలది శ్రీను, తోట మల్లేశ్, ఆనంద్, బ్రహ్మం, అశోక్, ఆనంద్, సాయి, నరేశ్, నర్సింహ్మా, శ్రీను, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.



ఆమనగల్లు మున్సిపల్ 6వ వార్డులో అక్షింతలను ఊరేగిస్తున్న వార్డు కౌన్సిలర్ మాండన్ దివ్య

## రోడ్డు ప్రమాదంలో పారిశుద్ధ్య కార్మికురాలి మృతి



భారతమ్మ(ఫైల్)

యాచారం, జనవరి13: రోడ్డు ప్రమాదంలో పారిశుద్ధ్య కార్మికురాలు మృతి చెందిన సంఘటన మండలంలోని గడ్డమల్లయ్యగూడ గ్రామంలో శనివారం జరిగింది. సీఐ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని గున్‌గల్ గ్రామానికి అనుబంధంగా ఉన్న ఇందిరానగర్ కాలానికి చెందిన భారతమ్మ (50) గడ్డమల్లయ్యగూడలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పని చేస్తున్నది. పని ముగించుకొని రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా మంచాల మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన జగదీశ్ అనే వ్యక్తి నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో అతడి ద్విచక్ర వాహనం ఆమెను బలంగా ఢీకొట్టింది. దీంతో భారతమ్మ తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. భారతమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సంక్రాంతి సెలవులు ఉండటంతో సొంతూళ్లకు వెళ్లే వారితో విజయవాడ జాతీయ రహదారి కిక్కిరిసింది. శనివారం పెద్దఅంబర్‌పేట వద్ద నల్లగొండ, ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు వెళ్లే వాహనాలు బారులు తీరాయి. జాతీయ రహదారిపై విస్తరణ పనులు కొనసాగుతుండటంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. **– పెద్దఅంబర్‌పేట, జనవరి 13**

## పైపు లైన్ నిర్మాణ పనులు ప్రారంభం



మంగళపల్లిలో పైపు లైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి

ఆమనగల్లు, జనవరి 13 : మంగళపల్లి గ్రామంలో ఎంపీటీసీ నిధుల నుంచి పైపు లైన్ నిర్మాణ పనులను సర్పంచ్ నర్సింహారెడ్డితో కలిసి వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని వైకుంఠధామంలో నీటి వసతి కోసం రూ. 1.75 లక్షలు తన నిధులు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొప్పు సాయి కుమార్, మాజీ ఎంపీటీసీ జంగయ్య, నాయకులు సురేందర్‌రెడ్డి, అంతయ్య, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో సంక్రాంతి క్రీడాపోటీలు



చేవెళ్లటౌన్: ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులందజేస్తున్న సర్పంచ్ శైలజారెడ్డి, మహిళా అధ్యక్షురాలు సమతారెడ్డి

కడ్తాల్, జనవరి 13 : మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎంపీఎల్ (ముద్విన్ ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్ శనివారం ప్రారంభమైంది. మూడు రోజులపాటు నిర్వహించే ఈ టోర్నీలో మొత్తం 12 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన జట్టుకు రూ.15 వేలు, ట్రోఫీ, రెండో స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10 వేలు షీల్డ్‌ను అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నరేశ్, శంకరయ్య, సైదులు, కృష్ణ, వినోద్, మహేశ్, రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**క్రీడలతో మానసిక ఉల్లాసం**

ఆమనగల్లు : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు వగ్గు మహేశ్ , లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీలోని అయప్ప కొండ దేవాలయ సమీపంలో సంక్రాంతి సందర్భంగా ఆమనగల్లు ప్రీమియర్ లీగ్ సెషన్-1 క్రికెట్ టోర్నమెంట్‌ను సింగల్‌విండో సీఈవో గోరటి దేవేందర్ తదితరులతో కలిసి ప్రారంభించారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో కొమ్ము ప్రసాద్, కడారి మహేశ్, టిల్లు యాదవ్, శివ సూర్య, సైదులు, గణేశ్, నరేశ్, అశోక్, గోపి, శ్రీను, భాస్కర్, మల్లేశ్, రాజు పాల్గొన్నారు.

**మంచాల :** మండలంలోని లోయపల్లి, ఆగపల్లి, చీదేడు, ఆంబోత్‌తండా గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు. సర్పంచ్‌లు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, మంగ క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు**

చేవెళ్లటౌన్ : చేవెళ్ల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. రంగురంగుల ముగ్గులను వేసి రకరకాల పూలను ముగ్గుల ముందు ఉంచడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శైలజ, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సమతారెడ్డి, ప్రధాన కార్యదర్శి సరిత తదితరులు పాల్గొన్నారు.



మంచాల : లోయపల్లిలో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్



కడ్తాల్ : ముద్విన్‌లో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న యువజన సంఘాల సభ్యులు